


**బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు శివారెడ్డి**

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
డిసెంబర్ : 28 గురువారం సంపుటి : 27 సంచిక : 284

# 2024 ఎన్నికల్లో పోటీ చేయడం లేదు

## - సంచలన నిర్ణయం తీసుకున్న ఎమ్మెల్యే అన్నా




అగ్ని న్యూస్, గిద్దలూరు: గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారు. 2024 ఎన్నికల్లో తాను పోటీ చేయడం లేదని స్పష్టం చేశారు. మార్కాపురం లోని ఆయన స్వగృహంలో మీడియా సమావేశంలో మాట్లాడారు. తనకు గిద్దలూరు సిటు ఇస్తామని జగన్ మోహన్ రెడ్డి హామీ ఇచ్చారని, తాను గెలవగలనని అయినా, అనారోగ్య కారణాల వల్ల ఎన్నికలకు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని వివరించారు. తనకు ఇన్ని సంవత్సరాలుగా అండగా ఉన్న గిద్దలూరు నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని అన్నారు. వైకాపా లోనే ఉంటానని, అధిష్టానం ఎవరికి సీటు ఇచ్చినా మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో కొందరు నాయకుల మూలంగా అవమానాలు ఎదుర్కొన్నానని, జిల్లా పెద్దలకు చెప్పినా ప్రయోజనం లేకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

---

## మార్కండేశ్వర స్వామి ఆలయంలో

# ఆరుద్రోత్సవ శివ ముక్కోటి





అగ్ని న్యూస్, మార్కాపురం: పట్టణంలోని శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి దేవస్థానంలో ఆరుద్రోత్సవం, శివ ముక్కోటిని పురస్కరించుకొని అర్చకులు రెంటచింతల వరుణ్ తేజ్ శర్మ స్వామి వారికి వేకువ జామున మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం ప్రత్యేక పూజా కార్యక్రమాలనునిర్వహించారు. ఈ సందర్భంగా విశేషంగా ఆలయంలో ఉత్తర ద్వారంగుండా శ్రీ జగదాంబ సమేత మార్కండేశ్వర స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. అదేవిధంగా విశేషంగా స్వామి వారికి ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని అన్నాభిషేకాన్ని అర్చకులు నిర్వహించారు. అన్నాభిషేకం లో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేశారు.. అనంతరం నాలుగు మాడ వీధులలో స్వామి వారి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా జగదాంబ అమ్మవారికి అర్చకులు వేలూరు ఆంజనేయ శర్మ అభిషేక , శ్రీచక్ర సహిత కుంకుమార్చన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ చైర్మన్ వాలిచర్ల కేశవరావు, ఆలయ ఈవో ఈదుల చెన్నకేశవరెడ్డి ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది కలవలపల్లి శ్రీనివాసులు, కొండ శ్రీనివాసులు పాల్గొన్నారు.

## కృష్ణ మోహన్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా

# అనాథలకు భోజన సదుపాయం




అగ్ని న్యూస్, మార్కాపురం: అందరి దేవుడు ఒక్కరే అనే నినాదంతో అన్నం పరబ్రహ్మ స్వరూపమని భావించి ఏఒక్కరు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో ఆకలితో ఉన్న ఏ జీవికైనా పట్టెడు అన్నం పెట్టినచో ఆ పరమాత్ముని ఆకలి తీర్చినట్లే అని భావిస్తూ బుధవారం రోజున కుందూరు పెద్ద కొండారెడ్డి కుమారుడు కుందూరు కృష్ణమోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మార్కాపురం పట్టణంలోని వీధుల వెంబడి రోడ్లమీద నివసిస్తూ ఎటువంటి జీవనాధారం లేని అనాధలకు వృద్ధులకు నిరుపేదలకు కేర్ హెల్పింగ్ హాండ్స్ సంస్థ వ్యవస్థాపకులు లింగాల చిన్న గాలిబ్ ఆర్థికసహకారంతో భోజనం సదుపాయం కల్పించారు. అనాధల, వృద్ధులయొక్క ఆకలి తీర్చినందున కుందూరు కృష్ణమోహన్ రెడ్డిని ఆ దేవుడు చల్లని దీవెనలు ప్రసాదించాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కృష్ణమోహన్‌రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆయన కోరారు.

## డిమాండ్లను తీర్చాలని మోకాళ్ళపై నిరసన



అగ్ని న్యూస్,మార్కాపురం: ఏపీ మున్సిపల్ వర్కర్స్ సిఐటియు ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుంచి నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా రెండో రోజు మోకాళ్ల పై కూర్చొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మెకు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గుమ్మ బాలనాగయ్య మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ రెగ్యులర్ చేస్తానని సమాన పనికి సమాన వేతనం ఇస్తామని, జీవో నెంబర్ సెవెన్ అమలు చేస్తామని ఇంజనీరింగ్ కార్మికులకు హెల్త్ డిస్క్ అలవెన్స్ ఇవ్వాలని అని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు చేయాలని జగనన్న కాలనీలో ఇళ్లస్థల ఏర్పాటు చేయాలని సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు జిపి తిరుమలయ్య సుబ్బరాయుడు చెన్నకేశవులు హిమాంశ హరి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సింహాలకు వింత వ్యాధి - పట్టించుకోని అధికారులు



అగ్ని న్యూస్,తర్లుపాడు: మండల కేంద్రం తర్లుపాడు గ్రామం లో గ్రామ సింహాల తాకిడి ఎక్కువైంది. కుక్కలకు వింత చర్మవ్యాధి సోకి చూడటానికే భయానకంగా ఉన్నాయి. వీటి ప్రభావం రోడ్డుపై ఆటలాడుకునే చిన్నారులకు సోకే ప్రమాదం ఉందని ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఒకటి రెండు కుక్కలు కాదు దాదాపు పది కి పైన కుక్కలకు వ్యాధి సోకింది కానీ దీని పై సంబంధిత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కుక్కల చర్మం పై వ్యాధి నివారణకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## బీజేపీ కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు శివారెడ్డి

అగ్ని న్యూస్, గిద్దలూరు: పట్టణంలోని రాచర్ల గేట్ సమీపంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని జిల్లా అధ్యక్షులు పివి శివారెడ్డి ప్రారంభించారు. అనంతరం కేంద్ర పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షుడు అపిసెట్టి ఉదయ్ శంకర్, పార్లమెంటు సమన్వయ కర్త సెగ్గం శ్రీనివాసులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జె వి నారాయణ ,జిల్లా ఉపాధ్యక్షులు భవ నాసి వెంకట రామాంజనేయులు, జిల్లా కార్య వర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, పట్టణ కార్యదర్శి యం వి రమణ పాల్గొన్నారు. అనంతరం నూతన కార్య వర్గం నియామకం పూర్తి చేశారు .

# 2024 ఎన్నికల్లో పోటీ చేయడం లేదు

రాష్ట్ర నాయకత్వం కూడా సరిగా స్పందించక పోవడం విచారకరమని అన్నారు.

### మాగుంట కుటుంబాన్ని ఎందుకు ఆదరించాలి?

ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి ని టార్గెట్ చేస్తూ గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. 34 సంవత్సరాల నుంచి మాగుంట కుటుంబాన్ని మన జిల్లా వాసులు ఆదరించారని,వారి కుటుంబం ఈ జిల్లా అభివృద్ధికి ఏమైనా తోడ్పడిందా అని ప్రశ్నించారు. మాగుంట ను ఆదరించడం ఇక బావ్యం కాదన్నారు.మొత్తం మీద గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు నిర్ణయం జిల్లా లోనే కాదు రాష్ట్ర వ్యాప్తంగాసంచలనం సృష్టించింది.మరి అధిష్టానం ఎలాంటి అడుగులు వేస్తుందో వేచి చూడాలి.

SAMARASATA SEWA FOUNDATION

## హిందూ ధర్మ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

అగ్ని న్యూస్, మార్కాపురం: స్థానిక శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయం నందు శుక్రవారం సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో హిందూ ధర్మ సమ్మేళనం ఉంటుందని రాష్ట్ర సంయోజకులు వేముల సుబ్బారావు తెలిపారు.ఈ సమ్మేళనం ఉదయం 9 గంటలకు ఏర్పాటు చేయడమైనదని,ఈ సమ్మేళనానికి ప్రతి ఒక్క హిందు బంధువులు (భజన బృందాలు,కోలాట బృందాలు,మాలాదారణ. గురుస్వాములు, స్వాములు ,శ్రీవారి సేవకులు,వివిధ క్షేత్రాల పెద్దలు,ధార్మిక సంస్థల పెద్దలు,దేవాలయాల కమిటీ పెద్దలు) అందరూ ఈ సమ్మేళనంలో పాల్గొనవచ్చు అని ఆయన తెలిపారు.



## జనం కోసం జనార్ధన్ కు విశేష స్పందన



అగ్ని న్యూస్, ఒంగోలు: జనం కోసం జనార్ధన్, బాబు షూరిటీ భవిష్యత్తుకి గ్యారెంటీ కార్యక్రమం ఒంగోలు నగరంలో అప్రతిహతంగా కొనసాగుతోంది. బుధవారం నగరంలోని 38వ డివిజన్ నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం లో టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు మాజీ శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ఇంటింటికి వెళ్లి మహిళలు,యువతతో మాట్లాడి సమస్యలను తెలుసుకుంటున్నారు. డివిజన్ లో మినీ మేనిఫెస్టో కరపత్రాలను అందజేసి తెదేపా అధికారంలోకి వస్తే అమలు చేయబోయే సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మంత్రి సురేష్ ఇంటిని ముట్టడించిన అంగన్వాడీలు





అగ్ని న్యూస్, మార్కాపురం: అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని డిమాండ్ చేస్తూ కార్యకర్తలు బుధవారం రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి సురేష్ ఇంటిని ముట్టడించారు. ఈ సందర్భంగా అంగన్వాడీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా ఐఐటియుసి నాయకులు షేక్ ఖాసిం, సిఐటియు నాయకులు బాలనాగయ్య లు డిమాండ్ చేశారు. గత కొద్దిరోజులుగా అంగన్వాడీలు చేస్తున్న నిరసన కార్యక్రమం బుధవారం 16 రోజులకు చేరుకుంది. పురవీధుల్లో నినాదాలు చేసుకుంటూ స్థానిక ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి ఇంటి వద్ద నిరసన తెలియజేశారు. తమ వేతనం 11,500 నుండి 26,000 పెంచాలని , పిఎఫ్ ఈఎస్ఐ లతోపాటు ఇళ్ల స్థలాలు కూడా మంజూరు చేయాలని నినాదాలు చేశారు. ప్రభుత్వం కాలయాపన చేయకుండా అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తదితర సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని స్థానిక ఎమ్మెల్యే కొందరు నాగార్జున రెడ్డి, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ పిఏ లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ సీనియర్ నాయకులు నాయకురాలు వెంకటరత్నం, లక్ష్మీదేవి తదితర అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు పాల్గొన్నారు.





## జాతీయస్థాయి ఔట్ స్టాండింగ్ బిజినెస్ ఎంటర్ ప్రెన్యూర్ అవార్డ్ పొందిన శిద్దా సుధీర్ కుమార్

అగ్ని న్యూస్, ఒంగోలు: జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ జాతీయ స్థాయి ఔట్ స్టాండింగ్ బిజినెస్ ఎంటర్ ప్రెన్యూర్ అవార్డ్హూను పారిశ్రామిక వేత్త,టీటీడీ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ అందుకున్నారు. బెంగుళూరు నేషనల్ కన్వెన్షన్ నాట్ కాన్ 2023 జూనియర్ చాంబర్హూఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హోటల్ హిల్టన్ జరిగిన వేడుకలలోహూహూ కర్ణాటక లేబర్ మినిస్టర్ సంతోష్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. టూ బిజినెస్ ఇండస్ట్రియల్ ప్రొఫెషనల్ అవార్డ్ వేడుకలలో జూనియర్ చాంబర్ ఇండియా జాతీయ ప్రెసిడెంట్ జె.ఎఫ్.ఎస్.కార్తికేయ చేతుల మీదగా శిద్దా సుధీర్ కుమార్ ఉత్తమ బిజినెస్మేన్ అవార్డ్ ను అందుకున్నారు. . ఈ సందర్భంగా జె.సి.ఐ ప్రతినిధులు మాట్లాడుతూ యువ పారిశ్రామిక వేత్తగా ఉత్తమ విజయాలు సాధించి,సేవా రంగాలలో విశేష సేవలు అందించిన, ఎంతో మందికి ఉపాధి కల్పించి పారిశ్రామిక రంగంలో తన కంటూహూ ప్రత్యేక గుర్తింపు పొందిన పారిశ్రామిక వేత్తగా శిద్దా సుధీర్ కుమార్ కు జాతీయహూ స్థాయి ఔట్ స్టాండింగ్హూ బిజినెస్మెన్ అవార్డ్ అందచేయడం సంతోషంగా ఉందని తెలిపారు. అనంతరం శిద్దా సుధీర్ కుమార్ మాట్లాడుతూ జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక జూనియర్చాంబర్ ఇంటర్నేషనల్ ఔట్ స్టాండింగ్ బిజినెస్ ఎంటర్ ప్రెన్యూర్ పురస్కారాన్ని అందుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. జె.సి.ఐ అమలు చేసే సామాజిక సేవా కార్యక్రమాలకు చేయుతను అందించేందుకుతప్పక కృషి చేస్తానని టీటీడీ బోర్డు సభ్యులు శిద్దా సుధీర్ కుమార్ తెలిపారు. అనంతరం జె. సి.ఐ ప్రతినిధులు శిద్దా సుధీర్ కుమార్ కు శాలువాతో సత్కరించిహూ మెమోంటో అందచేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ నేషనల్ ప్రెసిడెంట్ జె..ఎఫ్.ఎస్ కార్తికేయన్,ఐ. ఎమ్.ఎమ్.పాస్ట్ ప్రెసిడెంట్ జె.ఎఫ్.ఎస్. అంషూ షరాఫ్,ఎస్.ఎమ్.ఏ. నేషనల్ అడ్వైజర్ జె.ఎఫ్.ఎస్ రాఖీ జైన్, పాస్ట్ నేషనల్ చైర్మన్ జె.ఎఫ్. ఎస్ సంజయ్ మన్కడ్,ఎస్.ఎమ్.ఏ.నేషనల్ చైర్మన్ జె.ఎఫ్.జి.ప్రమోద్ కుమార్,ఎస్.ఎమ్.ఏ నేషనల్ వైస్ చైర్మన్ ఏరియా-ఏ .జె.ఎఫ్. ఎస్, ఒంగోలు పాస్ట్ నేషనల్ ప్రెసిడెంట్ నైనాల రామకృష్ణ జె.సి.ఐస్థాయి సౌత్ ఇండియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలి శాసనసభ్యులు బుర్రా





అగ్ని న్యూస్, కనిగిరి:మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయమని కనిగిరి శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్హూఅన్నారు. బుధవారం కనిగిరిలోహూహూ డి ఆర్డిఏ, వైయస్సార్ క్రాంతి పదం ఆధ్వర్యంలో జరిగిన సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మహిళలను రాజకీయంగా, ఆర్థికంగా అభివృద్ధి చేయాలని ప్రతి పథకం డబ్బులుమహిళలలో అకౌంట్లో అధికారులకు,నాయకులకు ఎవరికి సంబంధం లేకుండా వేస్తున్నారని తెలిపారు. మీరు అందరూ జగనన్నకు రుణపడి ఉండాలని అన్నారు. మహిళలు తీసుకున్న రుణాలతో సుస్థిరమైన జీవనోపాదులు గేదెలు, టైలరింగ్ మిషన్లు, అరటిపండ్లు మిషన్ లు ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా మహిళలు ఎదగాలని మహిళలకు జీవనోపాదులు పంపిణీహూ చేయడం జరిగింది. ఈ జీవనోపాదులు ఉపయోగించుకొని ప్రతి మహిళ లక్ష్యాధికారి కావాలని ప్రతి కుటుంబానికి సుస్థిరమైన జీవనోపాదులు ఏర్పాటు దిశగా అడుగులు వేయాలని శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్,గ్రామీణపేదరిక నిర్మూలన పట్టణ పేదల నిర్మూలన పథకం పీడీ తేళ్ళ రవికుమార్హూ కోరారు. డి ఎం ఈ జి ఏ, బ్యాంకు లింకేజ్ ద్వారా వచ్చిన 31 కోట్లు 87 లక్షల రూపాయల చెక్కులను ఈ సందర్భంగా పంపిణీ చేయడం జరిగింది. కొంతమంది మహిళలకు మిషన్లు పంపిణీ చేశారు. తదుపరి వెలుగు అధికారులు మహిళలు గ్రూపు సభ్యులు శాసనసభ్యులు బుర్రా మధుసూదన్ యాదవ్ ని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రంగనాయకుల రెడ్డి ,రాష్ట్ర మహిళాకార్యదర్శి, కౌన్సిలర్ సుజాత,రెడ్డి సంఘం నేత సుబ్బారెడ్డి, ఎపియం లు, సీసీ లు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
KITS
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
EAPCET/ECET CODE KCIT
MBA/ICET CODE KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
KITS
KRISHNA CHAITANYA
KITS




Cell:9052053003
RR MAN POWERS
Your Success is Our Motivation
R R MAN POWER SERVICES
: Our Services :
Security,Bouncers,House Keeping Service,
Garden Work Service,office Boys Service.
Door No .1-0,
Markapur Court Center, 4th Class Employees Complex,
MARKAPUR ,Prakasam Dist, Andhra pradesh,
aravind@rrmanpowers.com
info@rrmanpowers.com
www.rrmanpowers.com







Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)